విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 03 ఏప్రిల్ 2025 8 పేజీలు

పేదలపై పి-4 పిడుగు

- 27 రకాల ప్రశ్నలతో కుటుంబ సర్వే
- ఇంటిలో విలువైన వస్తువుల వివరాల నమోదు
- సంక్షేమ పథకాలు తొలగిస్తారని లబ్ధిదారుల ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: కూటమి నేతలు సూపర్ సిక్స్ పథకాలు అంటూ గత ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టి తీరా అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్నా వీటి అమలుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేదు. చెప్పిన వాగ్దానాలు అమలు చేయకుండా సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. తాజాగా పి-4 సర్వే పేరిట ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తేసేందుకు శ్రీకారం చుట్టారు. ఫోన్, టీవీ, ఏసి, కారు, ఫ్రిడ్జ్, ఇతర గృహోపకరణాలు, ఇల్లు స్వరూపం, రేకులా, స్లాబా, బ్యాంక్ అకౌంట్ ఇలా 27 రకాల ప్రశ్నలను సంధించి సమాధానాలను సేకరించి సంబంధిత వివరాలను సచివాలయ సిబ్బంది నింపాల్సిన పరిస్థితి. ఆపై ప్రజల ఫోనుకు వచ్చిన ఓటీపీని నమోదు చేసి ప్రక్రియను ముగిస్తున్నారు. ఏసీ ఉందని తెలిస్తే చాలు సచివాలయ సిబ్బంది వివరాలను ప్రభుత్వ రికార్డులలోకి నమోదు చేస్తు న్నారు. దీంతో తమకు సంక్షేమ పథకాలు ఆగిపోతాయని ఆందోళన పేదలలో నెలకొంది. వివిధ గ్రామాలలో ప్రస్తుతం ఈ సర్వే చడి చప్పుడు లేకుండా జరుగుతోంది. ఒక్కో సచివా లయ ఉద్యోగి రోజుకు తమ పరిధిలోని 200 కుటుంబాలను సర్వే చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో వారిపై పని భారం పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలలో పంచాయతీ

▶మిగతా 2లో..

పబ్లిక్,ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్షిప్ (పి-4) విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉగాది పండుగ రోజున ప్రారంభించారు. స్వర్ణాంధ్ర విజన్- 2047 లక్ష్యసాధనకు పి-4ఒక తిరుగులేని ఆయుధంగా ఘంటాపదం చేశారు. ఆగస్టు 15 కి ఒక రూపం తీసుకొచ్చి వచ్చే ఉగాది రోజున పి-4 ప్రగతిని ప్రజల ముందుకు ఉంచుతామన్నారు. విజన్ సాకారం కోసం కూటమి ప్రభుత్వం నిర్దేశించుకున్న పది సూత్రాలలో సున్నా స్థాయికి పేదరిక నిర్మూలన(జీరో ప్రాపర్టీ)ఒకటి. పి-4 సమాజంలో పై స్థాయిలో సంపన్నులుగా ఉన్న 10 శాతం మంది చేయూత ద్వారా అట్టడుగున కటిక దరిద్రంలో మగ్గుతున్న 20 శాతం మందిని ఆర్థికంగా పైకి తీసుకురావడమే తాము కనిపెట్టిన కొత్త విధానసారాంశంగా సర్కారు ఊదరగొడుతోంది. ప్రభుత్వం పేదలకు పథకాలిస్తే ధనికులు వారికి కెరీర్ పై మార్గదర్శకం గావించి ప్రయోజకులను చేయాలంటోంది. ఇవన్నీ వింటుంటే చంద్రబాబు మొదట్లో ప్రవేశపెట్టిన జన్మభూమి, కొన్నేళ్ల కిందట వచ్చిన శ్రీమంతుడు సినిమాతో పి-4 పోలిక కనిపిస్తుంది.

ఇనామ్ భూముల్లో లేఅవుట్లు

విశాలాంధ్ర - కడియం : కడియం మండలంలోని పలు గ్రామాల్లో గత కొన్నేళ్లుగా లేఅవుట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. లేఅవుట్లు వేసి అధికారికంగా భూముల క్రయ, విక్రయాలు జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు బాహాటంగానే చర్చించు కుంటున్నారు. ఇటీవల ఇనామ్ (ఫ్రీహోల్డ్) భూమిలో లే అవుట్ వేసి పనులు కూడా మొదలు పెట్టారు. సదరు లేఅవుట్ పనులు నిలిపివేయాలని స్థానిక రెవెన్యూ అధికారులు చెప్పినప్పటికీ, నిర్వాహకులు వారి పనులు వారు యథేచ్ఛగా చేసుకుపోతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. కడియం నుండి వీరవరం వెళ్లు ప్రధాన రహదారిని ఆనుకుని కడియపులంక గ్రామ పంచాయతీ పరిధి బుర్రిలంక రెవెన్యూ సర్వేనెంబర్ 197-5, ఖాతా నెంబరు 14 37, ఎల్ పి నెంబర్ 2919 లో సుమారు 64 సెంట్లు ఇనామ్ భూమిలో నూతనంగా

▶మిగతా 2లో..

టిడ్కో ఇళ్లు ఇస్తారా...మమ్మల్నే ఇవ్వమంటారా!

- మౌలిక సదుపాయాలున్నా జాప్యమెందుకు?
- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు
- రాజమండ్రి రూరల్‌లో సీపీఐ రాజకీయ ప్రచార జాత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : బొమ్మూరు-2లో 1200 ఇళ్లు 6 సంవత్సరాలుగా నిర్మాణం పూర్తి చేసినా ఇప్పటివరకు లబ్ధిదారులకు అందజేయ లేదని, కొన్ని ఇళ్లు పాడవుతున్నాయని, ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పేర్కొన్నారు. సీపీఐ రాజకీయ ప్రచార జాత 8 వ రోజులో భాగంగా బుధవారం బొమ్మూరు 2 లో టిడ్కో గృహాలను పరిశీలించారు. ప్రతి గదిని పరిశీలించారు. ఆనంతరం టిడ్కో ఏఈ అనంతలక్ష్మి తో ఇళ్ల లబ్ధిదారుల విషయాలపై మాట్లాడారు. అనంతరం ఫేజ్-1 లో ఉన్న టిడ్కో గృహాలు, బొమ్మూరు సెంటర్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో ప్రచార జాత నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ బొమ్మూరు ఫేజ్1 లో 2528 గృహాలు నిర్మించారని కానీ 75% మాత్రమే నివసిస్తున్నారని తెలిపారు. ఫేజ్ 2 లో 1200 గృహాలు నిర్మించి ఆరు సంవత్సరాలు అవుతున్నా. లబ్ధిదారులకు అంద జేయకపోవడం దారుణం అన్నారు. బ్యాంకులకు రుణం కట్టి ఇల్లు అందజేయకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. లబ్ధిదారులకు వెంటనే గృహాలు అందజేయాలని లేని పక్షంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ నాయకత్వంలో తామే వారికి అందజేస్తామని

▶మిగతా 2లో..

అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

జిల్లా ప్రత్యేక అధికారి
కె. ఆమ్రపాలి

విశాలాంధ్ర-ఏలూరు: అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఏలూరు జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణ ఏలూరు జిల్లా ప్రత్యేక అధికారి కె. ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధ వారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వితో కలిసి జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమ లును వివిధ శాఖల అధికారులతో జిల్లా ప్రత్యేక అధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమ్రపాలి మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల అధికారులు తమకు కేటా యించిన లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసి, ఏలూరు జిల్లాను రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు లభించేలా ప్రగతి పథంలో నిలపాలన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఏలూరు జిల్లాలో సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం పెంపొందించేందుకు రైతులకు ప్రభుత్వం అందించే చేయూ తపై రైతులకు అవగాహన కలిగించి మరింత విస్తీర్ణంలో సాగుచేసేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 2.65 లక్షల మంది పేదలకు ప్రతీనెలా రూ. 112. 50 కోట్లు సామాజిక పెన్షన్లుగా అందిస్తున్నామని, మొదటి రోజే దాదాపు 98 శాతం వరకు పెన్షన్ల

▶మిగతా 2లో..

పేదల సొంతింటి కల నెరవేర్చాలి

సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా
కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -భీమవరం: ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు సొంత గృహం లేక అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇచ్చి గృహ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేసి పేదల సొంతింటి కల నెరవేర్చాలని సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. ఇళు లేని నిరు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కూటమి సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఎ.పి.మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వరరావుకు ఇళ్ల స్థలాల వ్యక్తిగత అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కోనాల మాట్లా డుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇళ్ళు లేని

▶మిగతా 2లో..

రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర- పాలకోడేరు : జిల్లా వ్యాప్తంగా రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పాలకోడేరులో నిర్వహిస్తున్న ధాన్యం

కొనుగోలు కేంద్రాల సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు, సిబ్బందికి ఉన్న అవగాహనపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తూ ధాన్యం కొనుగోలుకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని సూచించారు. రైస్ మిల్లుల నుండి వచ్చిన గోనెసంచులను పరిశీలించి డ్యామేజ్ ఉన్న వాటిని తిరిగి పంపించి వేసి పిఎసిఎస్ సీఈవోలు ఈ విషయంలో సర్వ తీసుకోవాలన్నారు. వచ్చే వారంలో పాల కోడేరు మండలం కేటాయించిన మూడు లక్షల గోనె సంచులను సంబంధిత రైతు సేవా కేంద్రాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా మండల తహసీల్దార్, ఎంఎల్ఓ లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎన్. భారతి విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి వి. నారాయణరావు, ఎంఎల్ఓ ఫణి కుమార్, రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది, సహకార సంఘాల సీఈఓలు పాల్గొన్నారు.

హైదరాబాద్ వెళ్లి పెన్షన్ అందజేత

వెల్ఫేర్ అసిస్టెంట్ సేవలకు అభినందనలు

విశాలాంధ్ర-లింగపాలెం: ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెన్షన్‌దారుడైన కె. వెంకటేశ్వరరావుకు ధర్మాజీగూడెం వెల్ఫేర్ అసిస్టెంట్ ఆనంద్ హైదరాబాదు వెళ్లి మూడు నెలల పెన్షన్ అందజేశాడు. బాధిత పెన్షన్ దారుడు 3 నెలలుగా అస్వస్థత తోనే

చికిత్స పొందుతూ పెన్షన్ అందుకోలేక పోతున్నాడు. ఈ నెలలో పెన్షన్ అందుకో లేకపోతే రద్దు అవుతుంది. దీన్ని గమనించిన వెల్ఫేర్ అసిస్టెంట్ హైదరాబాదుకు సొంత ఖర్చులపై వెళ్లి చికిత్స పొందుతున్న పెన్షన్ దారునికి 3 నెలల పెన్షన్ అందజేశారు. దీంతో బాధిత పెన్షన్ దారుడు ఆనందం వ్యక్తం చేశాడు. కోదాడలో జరిగిన బస్సు ప్రమాదంలో పెన్షన్ దారునకు మెడకు, శరీరానికి గాయాలై శరీరం చచ్చుబడిపోయింది. అస్వస్థతతో ఆసుపత్రికి పరిమితమయ్యాడు. డప్పు కళాకారుల పెన్షన్ తీసుకుంటున్న పెన్షన్ దారునకు మూడు నెలలు పెన్షన్ ఒక్కసారిగా అందజేశారు. సొంత ఖర్చులపై హైదరాబాదు వెళ్లి అస్వస్థతతో బాధపడుతున్న పెన్షన్ దారునికి పెన్షన్ అందించిన వెల్ఫేర్ అసిస్టెంట్ ఆనంద్ ను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.

నిలపాలి

(1వ పేజీ తరువాయి)

పంపిణీ పూర్తిచేస్తున్నా మన్నారు. ఏలూరు జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు చేసే వివిధ రకాల ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్ కల్పించి, ఆన్లైన్ మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు చేసిన ఉత్పత్తులు రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 2.50 లక్షల ఉత్పత్తులు ఆన్లైన్ ద్వారా అమ్మకాలు జరిగి గిన్నిస్‌బుక్‌లో స్థానం సంపాదించారని, 50 ఉత్పత్తులు అమ్మకాలతో ఏలూరు జిల్లా మూడవ స్థానం సంపాదించిందన్నారు. సమావేశంలో డిఎఫ్ ఓ శుభం, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, డిఆర్డీఏ, డ్వామా పీడీ విజయరాజు, కె. వి.సుబ్బారావు, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీలత, వ్యవసాయాధికారి హబీబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

నెరవేర్చాలి

(1వ పేజీ తరువాయి)

పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలిచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామన్న వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు దాటిందని ఇళ్ల స్థలాలపై హామీలను అమలు చేయాలని జిల్లా వ్యాప్తంగా సీపిఐ గత ఆరు నెలలుగా సచివాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలు, కలెక్టరేట్ వద్ద ఆందోళనలు చేపట్టి అర్హులైన వేలాదిమంది పేదలతో ఇళ్ల స్థలాల దరఖాస్తులను సమర్పిస్తున్నామని, వారి దరఖాస్తులను ఆన్ లైన్ చేయించాలని, ఇళ్ల స్థలాలపై కలెక్టరేట్ కు రావడం ఇది రెండోసారని కోనాల గుర్తు చేశారు. ప్రతి పేదవాడికి ఇంటి స్థలం అందేవరకు సిపిఐ అండగా ఉంటుందన్నారు.

కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తమరాని శ్రీనివాస్, సిపిఐ నాయకులు కోన గొల్లయ్య, ఖాన్ భాషా, మహిళా సమాఖ్య నాయకులు ఆర్.జయమని, ఆర్.సావిత్రి, టి.ఎలిజిబెత్, డి.ఆదిలక్ష్మి, ఆర్.వెంకటలక్ష్మి , పెద్ద ఎత్తున ఇళ్ళ స్థలాల అర్జీదారులు పాల్గొన్నారు.

ఇవ్వమంటారా

(1వ పేజీ తరువాయి)

మధు తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ జట్లు లేబర్ యూనియన్ అధ్యక్షులు కుండ్రపు రాంబాబు మాట్లాడుతూ బొమ్మూరు ఫేజ్-2 లో కార్మికులు ఎక్కువగా ఉన్నారని, కార్మిక వర్గానికి ఇల్లు ఇవ్వకపోవడం వల్ల అద్దె కట్టుకోలేక కార్మిక వర్గం ఇబ్బంది పడుతుందని వెంటనే లబ్దిదారులకు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రచార జాతలో సిపిఐ నగర కార్యదర్శి వి. కొండలరావు, నగర సహాయ కార్యదర్శి సప్ప రమణ, టౌన్ కమిటీ సభ్యులు పి. లావణ్య, టి.నాగేశ్వరరావు, టి.త్రిమూర్తులు, జట్టు సంఘం అధికార బాడీ సభ్యులు అప్పలనాయుడు, బాలకృష్ణ, వెంకట్రావు తదితర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

లే అవుట్లు (1వ పేజీ తరువాయి)

లేఅవుట్లు వేసి పనులు కూడా మొదలుపెట్టారు. అసలు ఈ భూమి క్రయ, విక్రయాల పరిధిలోనికి వస్తుందా? ఈ భూమిని భూమార్పిడి చేసి లేఅవుట్లు వేసే వీలుందా? అనే ప్రశ్నలు స్థానికుల నుండి తలెత్తుతున్నాయి. వినియోగ తీరు ఉద్యానవనాల పెంపకంగా ఉన్న ఈ భూమి లే అవుట్‌గా మార్చేందుకు నిబంధనలు వర్తిస్తాయా? అంటూ మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఇలాగే కొనసాగితే మరి కొన్ని ఇనామ్ భూములకు కూడా రెక్కలొచ్చి లే అవుట్‌గా మారిపోతాయని కొందరు చెప్పుకొస్తున్నారు. ఈ తతంగంపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నిజాయితీగా వ్యవహరించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

పిడుగు (1వ పేజీ తరువాయి)

కార్యదర్శులను జవాబుదారీగా చేస్తూ మిస్సింగ్ సిటిజన్స్ సర్వే, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వే, వర్క్ ఫ్రం హోం, హౌస్ హోల్డ్ జియో టాకింగ్, డెత్ రీ వెరిఫికేషన్ సర్వే, ఆరేళ్ల పిల్లల ఆధార్ మిస్సింగ్ సర్వే, నాన్ రెసిడెన్స్ సర్వే, ఇంటి, కుళాయి పన్నులు, వసూలుతో పాటు ఆయా సర్వేలపై ఐ.వి.ఆర్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయాలు సేకరించి చిన్న విషయానికి కూడా కార్యదర్శులను వివరణ అడుగుతుండడంతో సచివాలయ సిబ్బంది సతమతమవుతున్నారు.

పి-4 లక్ష్యం సరైనదేనా?

పేదలకు ధనికులు సహాయపడాలన్న ఉద్దేశం బాగానే ఉన్నా ఆ 10 శాతం మంది సంపన్నులను ఈ 20 శాతం మంది పేదలను గుర్తించడం ఎలా..? పన్ను చెల్లింపులను బట్టి ధనికులను గుర్తిస్తారా..అన్న ప్రశ్న ఉదయిస్తుంది.

ఈడి, సిబిఐ, డిఆర్ఐ దర్యాప్తు సంస్థల వద్ద కూడా సంబంధాల సమాచారం దొరికే అవకాశం ఉండవచ్చు. పేదల గుర్తింపునకు సర్కారు పెద్ద ప్రశ్నావళిని తయారుచేసి గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందితో సర్వే చేయించింది. సర్వే అధికారులకు విశేషాధికారాలు ఇచ్చింది. అధికారులు తమ విచక్షణ ప్రకారం టీవీ,కారు,పక్కా భవనం ఉందని, భూములు ఉన్నాయని రాసేసుకోవచ్చు. ఇదే ప్రామాణిక మైతే చాలామంది పేదలు దారిద్ర్యరేఖ దాటేసి ఉన్నత స్థితికి చేరతారు. ధనికుల దత్తత వలన లాభపడటమేమోగాని ఉన్న రేషన్ కార్డు, పింఛన్లు,ఇతర ప్రభుత్వ పథకాలకు మంగళం పాడుతారేమోనని పేదలు బెంబేలెత్తిపోతున్నారు.

కార్పొరేట్లతో పేదల అభ్యున్నతి ఎలా...?

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్లకు విధించే పన్నుల శాతం తగ్గుతూ వస్తుంది. కేంద్రంలో వికసిత్ భారత్, రాష్ట్రంలో స్వర్ణాంధ్రవిజన్ రెండు కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలు. కార్పొరేట్లు పేదరిక నిర్మూలన కోసం ముందుకు రావాలని అనుకోవడం అత్యాశే అవుతుంది. ఆదాని-సెకి విద్యుత్ సరఫరా ఒప్పందం ద్వారా ప్రజల నుంచి లక్షల కోట్లు అప్పనంగా దోచి తిరిగి అదే అదాని నాలుగు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటే సమానం అయిపోతుందా..! ఇప్పటికే కార్పొరేట్లకు సహజ వనరులు ,ప్రాజెక్టులు, ప్రభుత్వ ఆస్తులను ధారాదత్తం చేస్తున్నాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యత అంటే వారు పన్నులు ఎగవేయడానికి మరో మార్గం.

నిరాకరించినా నమోదు...

సర్వేలో సిబ్బంది పొందుపరిచే అంశాలు ప్రస్తుత జీవన శైలిలో భాగమైనవే. స్మార్ట్ ఫోన్లు,బైక్ ఇలాంటి ప్రశ్నలు ఉండడంతో సంక్షేమ పథకాలలో కోతపడుతుందని ఆందోళన ప్రజలలో నెలకొంది. సర్వేకు ఎవరైనా నిరాకరిస్తే వారి పేర్లను సైతం నమోదు చేయాలని ఆదేశాలు సిబ్బందికి జారీ చేయడం కలవరానికి గురిచేస్తుంది. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు యధావిధిగా కొనసాగు తాయని అధికారులు అంటున్నా..క్షేత్రస్థాయిలో మాత్రం లబ్దిదారులలో అయోమయం నెలకొంది. ప్రభుత్వ చిత్తశుద్ధి, బడ్జెట్లో నిధుల కేటాయింపు, వాటి వ్యయంతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది. ఆదిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని కోరుకుందాం.

రాజధాని అమరావతికి రైల్వే లైన్ల అనుసంధానం : ఎంపీ పుట్టా మహేష్

-భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టు పూర్తికి చర్యలు

-కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానం

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాజధాని అమరావతికి రైల్వే లైన్లు అనుసంధానం చేస్తున్నామని, భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటు న్నట్లు కేంద్ర రైల్వేలు, సమాచారం, బ్రాడ్‌కాస్టింగ్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం

లోక్‌సభలో లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. రూ. 2155 కోట్లతో చేపట్టిన భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని రైల్వే సమస్యలను బుధవారం లోక్ సభలో ఎంపీ మహేష్ ప్రస్తావించారు. భద్రాచలం-కొవ్వూరు రైల్వే ప్రాజెక్ట్ పనులు ప్రస్తుతం పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్ర విభజన పరిస్థితుల నేపథ్యంలో కీలకంగా మారిన ఈ ప్రాజెక్టు వల్ల అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని లోక్ సభలో ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే విశాఖపట్నం - హైదరాబాద్ మధ్య 150 కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుందని, 200 గిరిజన ప్రాంతాలు, మారుమూల పల్లెలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర రైల్వేలు, సమాచారం, బ్రాడ్‌కాస్టింగ్, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టిన భద్రాచలం - కొవ్వూరు రైల్వే ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్నాయని, భద్రాచలం నుంచి సత్తుపల్లి వరకు 56 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ పనులు 2022 మే నాటికి పూర్తయ్యాయని, సత్తుపల్లి - కొవ్వూరు రైల్వే లైన్ పనులు పురోగతిలో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

గణిజర్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి : సీపీఐ విజ్ఞప్తి

విశాలాంధ్ర-చింతలపూడి: చింతలపూడి నుంచి కాంతం పాలెం వెంకటాపురం వెంకటాద్రి గూడెం మీదుగా గణిజర్లకు బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఐ నాయకులు స్థానిక శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ గణిజర్ల గ్రామంలో ఉన్న విద్యార్థులు రాఘవాపురం, సత్తుపల్లి వెళ్లాలన్నా, చింతలపూడి రావాలన్నా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని వీరితో పాటు గ్రామంలో కూరగాయలు

పండించిన చిన్న, సన్నకారు రైతులు వాటిని అమ్ముకోవ డానికి సత్తుపల్లి, చింతలపూడి రావాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గణిజర్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్‌ను కలిసి విన్నవించినట్లు సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు తెలిపారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు, పట్టణ కమిటీ సభ్యులు తాడిగడప మాణిక్యాలరావు, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ఆధార్ స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర - పాలకోడేరు : పాలకోడేరు మండలంలో నిర్దేశించిన గ్రామ సచివాలయాల వద్ద 0-6 సంవత్సరముల గల చిన్నపిల్లలకు స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి. రెడ్డియ్య తెలిపారు. ఆదార్ మొబైల్ క్యాంపులను సద్వినియోగపరచుకొనే విధంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, ఆధార్ మొబైల్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

ప్లాస్టిక్‌ను నిషేధించాలి

విశాలాంధ్ర -భీమవరం: మన ఆరోగ్యాలను మనమే పరిరక్షించుకోవాలంటే ఆరోగ్య సూత్రాలను పాటించాలని, ప్లాస్టిక్ నిషేధంపై

ప్రభుత్వాలు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, ప్లాస్టిక్ నిషేధ కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ నేడు ప్లాస్టిక్ మహమ్మారితో క్యాన్సర్ వ్యాధి వస్తుందని చెపుతున్నా అదే వాడటం నిర్లక్ష్య ధోరణిగా ఉందని, అందరూ క్షేమంగా ఉండాలంటే ప్లాస్టిక్ ను నిషేధించాలని అన్నారు. అనంతరం వాహన దారులకు అవగాహన కల్పించి ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. అద్దంకి రామారావు, చింతా రామ కోటేశ్వరరావు, బాలేపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

విశాలాంధ్ర-లింగపాలెం: రాష్ట్రంలోని పేదరికంతో ఉన్న అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పి4ను అమలు

చేస్తున్నారని దీన్ని సక్రమంగా అర్హులకు అందేలా కూటమి నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి నియోజక వర్గంలో పి4 అమలుపై కె. గోకవరంలో కూటమి నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. గత పాలనలో రాష్ట్రం అభివృద్ధికి దూరంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించవలసి ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం లబ్ధిదారులకు అందాలని, అందేలా కూటమి నాయకులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కూటమి నాయకులంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు. సమీక్ష కార్యక్రమంలో కూటమినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-టి నరసాపురం: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి

దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 6 వరకు పొడిగించినట్లు అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఆ పాఠశాలల ఏలూరు జిల్లా కన్వీనర్ డి ఎస్ బి శంకర రావు బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థ మంగళగిరి వారిచే నిర్వహించ బడుతున్న ఏలూరు జిల్లాలోని అప్పలరాజు గూడెం (బాలురు), నాగిరెడ్డి గూడెం (బాలికలు),ముసునూరు (బాలికలు) పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో 5,6,7,8 తరగతుల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశానికి దరఖాస్తులు ఏప్రిల్ 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 25వ తేదీన నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 8712625030 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో పేదలకు నిర్మిస్తున్న గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి బుధవారం జిల్లాలోని గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో పేదల గృహ నిర్మాణ ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రానున్న మే 31 వతేదీ నాటికి జిల్లావ్యాప్తంగా 13 వేల 525 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యానికి, ఇంతవరకు కేవలం 6వేల 832 ఇళ్ల నిర్మాణం మాత్రమే పూర్తి అయ్యిందని, ప్రస్తుత వేసవిలో ఇళ్ల నిర్మాణానికి అనుకూలమైన వాతావరణం ఉంటుంది కావున ఇంజనీరింగ్ సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న లింగపాలెం, ఆగిరిపల్లి, చింతలపూడి, ఏలూరు, నూజివీడు, మండవల్లి, జంగారెడ్డిగూడెం తదితర మండలాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్దేశించిన సమయంలో

లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. సత్యనారాయణ,గృహ నిర్మాణ శాఖ ఈఈలు, డిఈలు, ఏఈలు,గ్రామ/వార్డు సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పల్లె ప్రాంతంలో రహదారులకు మహర్దశ

ఎమ్మెల్యే ధర్మరాజు

విశాలాంధ్ర - ఉంగుటూరు : కూటమి ప్రభుత్వ హయాంలో పల్లె ప్రాంతంలో రహదారులకు మహర్దశ పట్టిందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఉంగుటూరు మండలం కాకర్లమూడి, వివి పురం, దొంత వరం, రాచూరు, సీతారామపురం గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మంచినీరు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. దీనిలో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఎంతోకాలంగా కాకర్ల మూడి, వి ఏ పురం గ్రామాలకు సరైన రహదారి లేకపోవడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర

ఇబ్బందులు పడేవారు అన్నారు. ఎన్నికల్లో తాను పర్యటించిన సందర్భంలో ఇక్కడ పడుతున్న ప్రజలు ఇబ్బందులను గుర్తించానని అన్నారు. దీనిలో భాగంగానే ఈ గ్రామాలకు పటిష్టమైన రహదారి ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిధులు కేటాయించినట్టు తెలిపారు. కాకర్లమూడి గ్రామంలో రూ. 18.5 లక్షలతో నిర్మించిన నాలుగు సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభిం చారు. వి ఏ పురంలో రూ.80 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును, రూ. 8 లక్షలతో నిర్మించిన కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కోటమ్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ పగడాల మృతిపై దర్యాప్తును సిబిఐకి అప్పగించాలి

పాస్టర్ల డిమాండ్

విశాలాంధ్ర లింగపాలెం: పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై అనుమానాలు ఉండటంతో దీన్ని సిబిఐకి అప్పగించాలని లింగపాలెం మండలంలోని వివిధ సంఘాల

పాస్టర్లు డిమాండ్ చేశారు. పగడాల ప్రవీణ్ మృతికి నిరసనగా ధర్మాజీ గూడెం నుంచి లింగపాలెం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. లింగపాలెం మండల యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం.విజయ రాజు, సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. ఆశీర్వాదం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రైస్తవ మత బోధకులకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.పగడాల ప్రవీణ్ మృతిపై న్యాయం చేయాలని కోరారు. పాస్టర్లను చులకన భావంతో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. ధర్మాజీగూడెంలో పాస్టర్లు రహదారిపై నిరసన తెలిపారు. దీంతో ప్రధాన రహదారిపై కొద్దిసేపు వాహనాలు నిలిచిపోయాయి. ఇక్కడి నుంచి లింగపాలెం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు న్యాయం కావాలంటూ ధర్నా చేశారు. పాస్టర్ మృతిని సిబిఐ అప్పగించాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయంలోని అధికారులకు పాస్టర్లు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఆశీర్వాదం,కె. ఆనందరావు,ఎస్. ప్రభుదాసు, ఇమ్మానుయేలు, మహిళా పాస్టర్లు, దళిత సంఘ నాయకులు ముళ్ళపూడి. సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి కళాకారులు టీవీఎస్ రాజుకు సన్మానం

విశాలాంధ్ర-కామవరపుకోట: ఉగాది పండుగ సందర్భంగా జంగారెడ్డిగూడెం ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు దారం సత్యనారాయణ ఏపి

ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ బుర్రకథ కళాకారుడు టీవీఎస్ రాజును సత్యనారాయణ తన నివాసానికి ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ టీవీఎస్ రాజు గత 15 సంవత్సరాల వయసు నుండి కళా ప్రదర్శనలకు శ్రీకారం చుట్టి ప్రజానాట్యమండలి సభ్యునిగా చేరి సుదీర్ఘకాలం బుర్రకథలు, వీధి నాటకాలు ప్రదర్శించి 50 సంవత్సరాలు పైగా తన కళా జీవితాన్ని కొనసాగిస్తున్న టీవీఎస్ రాజును సత్కరించటం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. సన్మాన గ్రహీత టీవీఎస్ రాజు మాట్లాడుతూ రంగస్థల కళాకారునిగా తొలిసారిగా రంగస్థలంపై అడుగు పెట్టింది జంగారెడ్డిగూడెంలోనే అన్నారు. సీపీఐ సభ్యునిగా జంగారెడ్డిగూడెంలో ఎర్రజెండా చేతబట్టి పార్టీ ఉద్యమాలకు శ్రీకారం చుట్టింది కూడా జంగారెడ్డిగూడెంలోనే అని తెలిపారు. ఆనాటి సిపిఐ నాయకులు, రంగస్థలం కళాకారులు తనను ప్రోత్సహించి కళాకారునిగా, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ప్రోత్సహించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్

విశాలాంధ్ర-చింతలపూడి: ప్రజా సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అనిఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. చింతల

పూడి పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో బుధవారం ప్రజలతో ఎమ్మెల్యే, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజా వినతులను స్వీకరించారు. ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ప్రజా వేదిక లక్ష్యమని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఏర్పాటు చేసి మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని, పరిష్కరించే విధంగా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డి. పావని, తహసీల్దార్ ప్రమద్వర, ఎంపీడీవో ఎం. మురళీకృష్ణ, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి సోపాన పథకానికి ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో స్వయం ఉపాధి సోపాన పథకానికి ఎంపిక చేసే అభ్యర్థులకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన

ఇంటర్వ్యూలు ముగిశాయి. మూడు రోజులపాటు ఈ ఇంటర్వ్యూలు జరిగాయి. స్వయం ఉపాధి సోపానంలో రుణాల కోసం 723 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 701 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎంపీడీవో వాణి, ఎస్.బి.ఐ, యూనియన్ బ్యాంకు, గ్రామీణ చైతన్య బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ పథకంలో రూ1.52 లక్షలు మేర రుణాలు ఇస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. మండలంలో 43 మంది బీసీలు,10 మంది కాపులు,4 కమ్మ సామాజిక వర్గానికి ఈపథకంలో రుణాలు అందిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

ఆమ్రపాలికి కలెక్టర్ సాదర స్వాగతం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వంచే నియమించ బడిన అనంతరం తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన ప్రత్యేక అధికారి కె.ఆమ్రపాలికి కలెక్టర్ కె. వెట్రిసెల్వి బుధ వారం పులమొక్కను అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ కె.వెట్రిసెల్విని ప్రత్యేక అధికారి ఆమ్రపాలి అడిగి తెలుసుకున్నారు. జిల్లాను వ్యవసాయ పరంగానే కాక పారిశ్రామికంగా రాష్ట్రస్థాయిలో అభివృద్ధిపథంలో నిలిపేందుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా అధికారి,ప్రత్యేక అధికారి కలిసి చర్చించారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధికి అనువైన అంశాలు, కొల్లేరు, పాపికొండలు, పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతాలలో పర్యాటకంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ వెట్రిసెల్వి తో ఆమ్రపాలి చర్చించారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైంది

విశాలాంధ్ర - కలిదిండి: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని ప్రధానోపాధ్యాయులు అనిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని ఆరుతెగలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంట్ బయాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు సైదు మృత్యుంజయుడు పదవి విరమణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో 29 ఏళ్లు విశిష్ట సేవలు అందించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అవసరం మేరకే సలహాలు, సూచనలు ఇస్తూ మితభాషిగా పేరు తెచ్చుకున్నారన్నారు. బడికి రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా కృషి చేశారన్నారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో చెత్త వేయకుండా పాఠశాలను పరిశుభ్రతగా ఉండేలా విద్యార్థులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇచ్చేవారన్నారు. ఉపాధ్యాయులు, బంధువులు మృత్యుం జయుడు మాస్టర్ గురించి తమకున్న పరిచయాలు గురించి వినిపించారు. మృత్యుంజయుడు మాస్టారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి పౌరులని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని మంచి మార్కులతో పాస్ అయ్యి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నానని అన్నారు.అనంతరం శాలువాలతో, పూల మాలలతో పదవీ విరమణ చేస్తున్న మృత్యుంజయుడు దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి విందు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, బంధువులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కలిదిండి: సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి మండల అధ్యక్షులు పోకల జోగిరాజు అన్నారు. బుధవారం మండలంలోని వెంకటాపురం గ్రామపంచాయతీ వద్ద నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడగానే వృద్ధాప్య,వితంతు పింఛన్లను రూ.4 వేలు, వికలాంగులకు రూ. 6 వేలు పెంచి పింఛన్ లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. గతనెలలో పెన్షన్ తీసుకోకపోతే ఆ నెలలో సొమ్ము రద్దయ్యేదని కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు నెలలు తీసుకోకపోయినా మూడో నెలలో తీసుకునే వెసులుబాటు కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, సర్పంచి గూడవల్లి శ్రీనివాసరావు, వీఆర్వో కమల్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాతృ మరణాలు నమోదు కాకూడదు

డి ఎం హెచ్ ఓ డాక్టర్
జి.గీతా బాయి

విశాలాంధ్ర- భీమవరం టౌన్: జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో మాతృ మరణాలు నమోదు కాకూడదని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతా బాయి అన్నారు. బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లాలో మాతృ మరణాల నివారణలో భాగంగా సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో మార్చి-2025 నెలలో సంభవించిన మాతృ మరణమును సమీక్షించారు. మాతృ మరణాలు సంభ వించకుండా గైనకాలజిస్టులు తీసుకో వలసిన చర్యలపై చర్చిం చారు. ఈ సంద ర్భంగా ప్రైవేట్ ఆసుపత్రుల నుండి వచ్చిన ప్రసూతి వైద్య నిపుణులతో మాతృ మరణాల నివారణలో తీసుకోవలసిన చర్య లను వివరించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో మాతృ మరణాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవలసిందిగా అధికారు లకు, ప్రైవేట్ యాజమాన్యా నికి, క్షేత్రస్థాయి సిబ్బందికి తగు సూచనలను జారీ చేశారు, ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ దేవ సుధా లక్ష్మి, ఇతర ప్రసూతి వైద్య నిపుణులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో మెప్మా ఉత్పత్తులు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల స్వయం సహా యక సంఘాల ఉత్పత్తులను ఓ.ఎన్.డి.సి ప్లాట్‌ఫారమ్ ద్వారా అమ్మి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం అభినందనీయమని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్లో కలెక్టర్‌ను జిల్లా మెప్మా అధికారులు కలిసి గిన్నిస్ బుక్ రికార్డ్స్, వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్లను చూపించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులను ఓ.ఎన్. డి.సి వేదికగా ఒకే రోజు 1.50 లక్షల ఆర్డర్లను పొందినందుకు గుర్తింపుగా గిన్నిస్ రికార్డును ఆ సంస్థ ప్రతినిధులు అందజేయడం జరిగిందని, దీనిలో జిల్లా ఎస్.హెచ్.జిల భాగస్వామ్యం 6,500 గా ఉందని మెప్మా అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓఎన్డిసి అమ్మకాలలో జిల్లా భాగస్వామ్యం పెద్ద మొత్తంలో పెరగాలని సూచించారు. ఈ సందర్భంలో మెప్మా జిల్లా లైవ్లీహుడ్స్ స్పెషలిస్ట్ సిహెచ్ నాని బాబు, జిల్లా ఐబి గ్రంధి పార్వతి, జిల్లా ఈ మార్కెట్ స్పెషలిస్ట్ సిహెచ్ మోహన్ వున్నారు.

పురపాలక సంఘ కార్యాలయము, నరసాపురం

ఆర్.ఓ.సి. నెం.54/2022/ఏ1 తేది. 01.04.2025

బహిరంగ వేలం నోటీసు

2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి నరసాపురం పురపాలక సంఘమునకు చెందిన రోజువారీ మార్కెట్టు యందు రుసుములు వసూలు చేసుకొను హక్కులకు సంబంధించి బహిరంగ వేలమును 2వ పర్యాయము పేపర్ నోటిఫికేషన్ నందు ప్రచురణ ద్వారా ది.09.04.2025 వ తేది బుధవారం ఉదయం గం.11.00ల లగాయతు సదరు పాటలు పూర్తి అగు వరకూ పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీయుత కమీషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. వేలము నందు పాల్గొను వారు ముందుగా అందుకు సంబంధించి ధరావత్తు మరియు సాల్వెన్సీ సర్టిఫికెట్ దాఖలుపరచి పాటలందు పాల్గొనవచ్చును.

వ. నెం.	గుత్త వివరములు	వేలము సమయముకు ముందు చెల్లించవలసిన ధరావత్తు	సాల్వెన్సీ విలువ
1	2	3	4
1	నరసాపురం పురపాలక సంఘమునకు సంబంధించిన రోజువారి మార్కెట్టు నందు మరియు రోడ్డు మార్జినులందు ఫీజులు వసూలు చేసుకొను హక్కు చేపల మార్కెట్‌తో సహా.	రూ.3,00,000/-	రూ.5,00,000/-

షరతులు:- గెజిట్ నోటిఫికేషన్ నెం.09, తేది.13.03.2025 గల షరతులకు లోబడి సదరు వేలం పాట యందు పాల్గొనవలెను.ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

గమనిక :- ప్రకటించిన గెజిట్ నందలి నెం.5 గల షరతు ప్రకారము ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్ (EC) నకలు జతపర్చి దాఖలు పరిచిన వారు మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు, పాటలో పాల్గొనుటకు సాల్వెన్సీ విలువ నగదుగా స్వీకరించబడదు. మరియు సాల్వెన్సీ సర్టిఫికేట్స్ బహిరంగ వేలం ముందు రోజు వరకూ మాత్రమే జారీ చేయబడును. బహిరంగ వేలం జరుగు రోజున సాల్వెన్సీ ధరఖాస్తు స్వీకరించబడదు. లీజుదారుడు గెజిట్ రెట్ల మేరకు ఆశీలు వసూలు చేయవలెను. అట్లుగాక ఎక్కువ రేట్లు వసూలు చేసిన యెడల లీజును రద్దు పరచి తిరిగి వేలం నిర్వహించబడును.

(సం). ఎం. అంజయ్య, కమీషనరు
నరసాపురం పురపాలక సంఘం

ఆక్రమణలను తొలగించి రోడ్డును వెడల్పు చేయండి

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండలం రాచూరు శివాలయం వద్ద రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఏపీ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘు రామకృష్ణంరాజు అధికారులకు ఆదేశించారు. బుధవారం డిప్యూటీ స్పీకర్‌తో పాటు, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్స మట్ల ధర్మరాజు తక్కువ వెడల్పు కలిగిన రోడ్డు మలుపు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు రోడ్డు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి రోడ్డు విస్తరణ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన పలు శాఖలకు చెందిన అధికారులతో మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దాడిలో గాయపడిన ప్రసాద్‌కు చికిత్స

విశాలాంధ్ర - ఉంగుటూరు : వివాహేతర సంబంధం కారణంగా ఒక వ్యక్తిని మరో వ్యక్తి దాడి చేసిన సంఘటన మంగళవారం రాత్రి ఉంగుటూరులో జరిగింది . దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉంగుటూరు కు చెందిన ప్రసాద్‌పై అదే గ్రామానికి చెందిన రాజు పదునైన ఆయుధంతో దాడి చేశాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన ప్రసాద్ తాడేపల్లి గూడెంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చేబ్రోలు ఎస్సై సూర్య భగవాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద బీసీ కార్పొరేషన్, ఓసి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఎంపీడీవో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో చైతన్య గోదావరి బ్యాంక్, ఎస్బిఐ బ్యాంక్, జిసిబి బ్యాంక్, యూనియన్ బ్యాంక్, మేనేజర్లతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో చొప్పరమన్న గూడెం, గవరవరం, కొయ్యలగూడెం, కన్నాపురం, బయ్యనగూడెం, పరింపూడి, బోడిగూడెం గ్రామాల వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. బీసీ కార్పొరేషన్, ఓసి కార్పొరేషన్ రుణాలకు 1100 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకురాలి పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో బోడిగూడెం-2 ఓసి,(1) అచ్యుతాపురం -1 ఓ సి,(1) శ్రీరంగపట్నం - బి సి. డి.(1), గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలలో సహాయకురాలు ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు సిడిపిఓ తులసి తెలిపారు. వివాహమై స్థానిక మహిళలై ఉండాలని, 1- 7-2025 తేదీకి 21 సంవత్సరాలు నిండి, 35 సంవత్సరాల లోపు ఉండాలని అన్నారు. కనీస విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. వేరొకరి సహాయం లేకుండా తమ పని వారు చూసుకుని, పిల్లల రక్షణ చూసుకోగలిగి ఉండాలని అన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి తగు ధ్రువీకరణ పత్రాలు, జత చేసి, (నివాస పత్రము, కుల ధ్రువీకరణ పత్రము, పదవ తరగతి మార్క్ లిస్ట్, పుట్టిన తేదీ, అంగవైకల్య పత్రం, భర్త మరణించినచో మరణ ధ్రువీకరణ పత్రం, సంబంధించిన మొదలగు పత్రాలపై గెజిటెడ్ సంతకం చేయించుకొని,3-42025 నుండి 17- 4 -2025 , సాయంత్రం 5 గంటల్లోపు ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఏపీఓగా సత్యవతి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓగా బివిఎన్ సత్యవతి బుధవారం బాధ్యతలను చేపట్టారు. అనంతరం ఎంపిడిఓ ఎమ్ భారతి ఆధ్వర్యంలో ఏపీఓ అధ్యక్షతన సత్యవతి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. ప్రతీ గ్రామ పంచాయితీలో నేటి నుండి ముమ్మరమంగా పనులు కల్పించి ఉపాధి వేతనదారులు అందరికీ వంద రోజులు పని కల్పించాలని సగటు వేతనము 307రూపాయలు వచ్చేలా కొలతలు ప్రకారం పనులు చేయించాలని సూచించారు. ఎన్ ఆర్ ఈజీఎస్ కార్యాలయంలో ఈసిటీ నాగేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ పి సింహద్రి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది, అన్ని పంచాయితీల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సోముకు ఎమ్మెల్యే నల్లమిల్లి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - అనపర్తి : నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని సత్కరించారు.బుధవారం వెలగపూడిలోని ఏపి శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు ఛాంబర్‌లో జరిగిన సోము వీర్రాజు ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాసన మండలి చైర్మన్ మోషన్ రాజును ఎమ్మెల్యే నల్లమిల్లి మర్యాదపూర్వకంగా కలిశారు.

శంకరాచార్య ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - దేవరపల్లి: దేవరపల్లి జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్య ధ్యాన మందిరంలో బుధ వారం శివానందల హరి సౌందర్యలహరి పారాయణ చేశారు. ఆదిశంకరాచార్య ధ్యాన మందిరం మహిళా కమిటీ సభ్యులు రెండు నెలల నుండి శివానందలహరి పారాయణ నేర్చుకుంటున్నారు. తాడేపల్లిగూడెంకు చెందిన నక్క రాధా వెంకట సత్య కుమారి శివానందలహరి పారాయణ నేర్పించారు. ఈ సందర్భంగా జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య ధ్యాన మందిరంలో 200 శ్లోకాలను పారాయణం చేశారు. అంతకుముందు ఒకే పానిపట్టంపై గల జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యులు విఘ్నేశ్వరుడు మహాలక్ష్మి సరస్వతి అమ్మవారి కు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చలంచర్ల వీర వెంకట హరినాథ్ ప్రధాన కార్యదర్శి తోట సత్యనారాయణ సహాయ కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు నారాయణ విశ్వేశ్వరరావు, గౌరవ సలహాదారు విప్పుభట్ల రామారావు సౌందర్య హరి శివానందలహరి పారాయణ మహిళా సభ్యులు అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువు నక్క రాధా వెంకట సత్య కుమారి, వెంకట సత్యనారాయణ దంపతులను మేమెంటో సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురువు రాధాకుమారి మాట్లాడుతూ రెండు నెలల నుండి భక్తిశ్రద్ధలతో శివానందలహరి పారాయణ లో 100 శ్లోకాలను ఏ విధమైన దోషాలు లేకుండా పారాయణ చేశారని మహిళలను అభినందించారు.

అవినీతి రహిత పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- భూసమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావాలి
- రీ సర్వేలో ఎమ్మెల్యే బత్తుల

విశాలాంధ్ర - రాజానగరం : తమను నమ్మి అధికారం కట్టబెట్టిన ప్రజలకు అవినీతి రహిత పాలన అందించ డమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. తహశీల్దార్ జి.అనంత లక్ష్మీ సత్యవతి దేవి ఆధ్వర్యంలో మండలం లోని తోకాడ గ్రామంలో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ మాట్లాడుతూ ఏపీ వ్యాప్తంగా రెవెన్యూ సమస్యలు సత్వర పరిష్కార దిశగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పయనిస్తోందన్నారు. గత ప్రభుత్వంలో భూముల విషయంలో రైతులు, ప్రజలు అనేక అనేక ఇబ్బందులు పడ్డారని, వాటిని గుర్తించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆ సమస్యల పరిష్కార కోసం రీసర్వే తలపెట్టిందని చెప్పారు. తమ భూముల విషయంలో రైతులు,ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుని రావాలని, అవి పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సత్కరించారు. పలువురు అర్జీదారులు తమ సమస్యలు పరిశీలించాలని వినతి పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేయర్ ఏడి,తహశీల్దార్ జి. అనంత లక్ష్మీ సత్యవతి దేవి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు నరసయ్య, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలుపై దాడి చేసిన నిందుతులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - సీతానగరం : ఉపాధ్యాయురాలు పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మండల యుటి ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఈ శ్రీమణి మాట్లాడుతూ విద్యార్థులు చేస్తున్న అల్లరులను, తప్పులను తల్లిదండ్రులకు తెలియ చేయడం ఉపాధ్యాయుల బాధ్యత. కాని అలా తెలియజేయడాన్ని తప్పుగా భావించి టీచర్ పై దాడి చేయడం అమానుషం అని అన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అమానుషం. విధులలో ఉన్న టీచర్ 2 దాడి చేసిన వారిని కఠినంగా రక్షించాలని " డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు మెమోరాండం లు అందించారు. ఈ నిరసనలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయినులు, మహిళా విభాగం కార్యకర్తలు పాల్గొన్నారు.

రీ సర్వే, ఇసుక ర్యాంపుపై గ్రామసభ

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో మునికూడలి గ్రామ పంచాయితీ పరిధిలో సచివాలయం వద్ద బుదవారం తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం సబ్ డివిజన్ సబ్ కలెక్టర్ కృష్ణ నాయక్ ముఖ్య అతిథిగా రీ సర్వే ప్రారంభం, ఇసుక ర్యాంపు పై గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏ విధమైన తప్పులకు తావు లేకుండా రైతుల సమక్షంలో మీ భూమిని రీ సర్వే చేసేందుకు అధికారులు ఈ గ్రామ సభ ద్వారా సిద్ధం అయ్యారు అని అన్నారు. కావున రైతులు అందరూ రీ సర్వే అధికారులకు సహకరించాలని కోరారు. ములక ళ్లంక గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 12 ఎక రాల పట్టా భూమిలో ఇసుక ర్యాంపు నిర్వహణకు ప్రజా అభిప్రాయ సేకరణ చేశామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటి స్తూ ర్యాంపు నిర్వహణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఎస్ఓఎస్ కృష్ణ కుమార్, పర్యావరణ సంరక్షణ శాఖ ఈఈ,డిటి మూర్తి, విఆర్ఓ చిన్నా రావు రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

కాండం తెగులు నివారణకు సూచనలు

విశాలాంధ్ర - జగ్గంపేట : కాండం కుళ్ళు తెగులు నివారణ కు పెద్దాపురం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సీతారామ శర్మ, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త సుజాత రైతులకు సూచనలు చేశారు. మండలం లోని కాట్రావులపల్లి గ్రామ వరి పొలాలను బుధవారం వారు స్థానిక మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్ కలిసి పరిశీలించారు. ఒరిస్సా బోండాలు, బోండాలు ఎమ్‌టియు, 3626 రకాలు పండి స్తున్న పొలాల్లో కాండం కుళ్ళు తెగులు ఉన్నట్లు గుర్తించారు. దాని నివారణకు పొలంలోని నీళ్లను తీసివేసి వాలిడామైసిన్ కానీ, టెబుకొనజోల్ మందులను ఒక లీటర్ నీటికి రెండు మిల్లీలు కలుపుకుని పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఆ తరువాత పొలంలోకి కొత్త నీటిని పెట్టుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

10న గజ్జనపూడిలో గంగాలమ్మ సంబరం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని గజ్జనపూడి గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్ దగ్గర ఉన్న గింజల వారి గంగాలమ్మ తల్లి ఆలయం వద్ద బుధవారం పసుపు రాట కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఈనెల 10న గంగాలమ్మ తల్లి గాబు సంబరం, అన్నదానం నిర్వహిస్తున్నట్లు గింజల వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 3, 4వ తేదీలలో ఉదయం 10 గంటల నుంచి వివిధ కార్పొరేషన్ రుణాలు లబ్ధిదారులు ఎంపికకు ఇంట ర్వ్యూలు నిర్వహిస్తారని ఎంపిడిఓ రాంబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 3వ తేదీన తాటిపాక, పొదలాడ, పాల గుమ్మి, సోంపల్లి, శివకోడు, చింతపల్లి, కొట్రేనిపాడు, మెరకపాలెం గ్రామాలకు, 4వ తేదీన రాజోలు, పొన్నమండ, బి సావరం, కూనవరం, వేగివారిపాలెం, కడలి, ములికిపల్లి గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ సంబంధిత ధృవపత్రా లతో హాజరు కావాలని సూచించారు.

లబ్ధిదారుల ఎంపిక

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలంలో వివిధ కార్పొరేషన్ రుణాల మంజూరు, లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం తాళ్ళ పూడి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండలానికి కేటాయించబడ్డ 65 యూనిట్లకు 655 మంది దరఖాస్తులు చేసుకున్నారు. మంచాల పరిధి లోకి వచ్చే తాళ్లపూడి యూనియన్ బ్యాంక్, ప్రక్కిలంక, పెద్దెవం స్టేట్ బాంక్ బ్రాంచ్ లు, అన్నదేవరపేట బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంగిడి యూనియన్ బ్యాంక్, ధర్మవరం యూనియన్ బ్యాంక్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసుర్లు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ అధికారం కావటం వల్ల లబ్ధి దారుల ఎంపిక లో ఎవరికి వారు తమ పార్టీ అభిమానులకే అవకాశం కలగాలని ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నిబంధనలు మాత్రం కఠిన తరంగా ఉన్నాయని, అభ్యర్థుల ఎంపిక చేసుకున్న యూనిట్ ని బట్టి, బ్యాంకర్లు లబ్ధి దారుల ని ఎంపిక చేస్తారన్న వాదన వినబడింది.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

విశాలాంధ్ర - ఆలమూరు : రాజమండ్రిలోని జాతీయ రహదారిలో అనుమానస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేయాలని మండల పాస్టర్స్ ఫెలోషిప్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వారి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన ఆలమూరులో కొవ్వొత్తులతో శాంతి యుత ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అనుమానాలను కలిగిస్తున్న పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతుని రోడ్డు ప్రమాదంగా చూడకుండా అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఆయన చనిపోవడానికి గల కారణాలు కనిపెట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ మేరకు పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కేజే ప్రకాష్ బాబుకు ఆయన కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.

ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ప్రారంభం

విశాలాంధ్ర - ఆలమూరు : జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం సారథ్యంలో మండల శాఖ అధ్యక్షులు బొంతు లోకేష్ అధ్యక్ష తన పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఉచిత పాలిటెక్నిక్, కెరియర్ గైడెన్స్, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు స్థానిక ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం మాట్లా డుతూ సుమారు 15 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఉచితంగా మెటీరియల్ అందించడం, పాలిటెక్నిక్ కోచింగ్ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చొల్లంగి శ్రీధర్ మాట్లాడుతూ ఈ అవకా శాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ స్థానానికి చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లా ఆర్థికకార్యదర్శి వాసా దుర్గా ప్రసాద్, ఆల మూరు ఎలక్ట్రికల్ ఏఇ ప్రసాద్, మండలం బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు వైవివి రమణ, వాకా గోవిందరాజు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఏపీఓగా కృష్ణంరాజు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండల ఉపాధి హామీ ఏపీవోగా ఎం కృష్ణం రాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. జగ్గంపేట నుండి బదిలీ అయ్యి గండేపల్లి మండ లానికి వచ్చానని కృష్ణంరాజు అన్నారు. ఎంపీడీవో నాతి బుజ్జిను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. కృష్ణంరాజు మాట్లాడుతూ గండేపల్లి మండలానికి రావడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు, నాయకులు మండల అభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని కోరారు.

తడి - పొడి చెత్త సేకరణపై అవగాహన

విశాలాంధ్ర - కరప : మండలంలో పెద్దాపురప్పాడు గ్రామంలో తడి పొడి చెత్త పై మండల పంచాయతీ విస్తరణ అధికారి అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి పంచాయతీ ఇచ్చిన డబ్బాలలో తడి పొడి చెత్తను విడివిడిగా వేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని వారికి తెలిపారు. ఈ చెత్తను సంపద కేంద్రాలకు తరలించి సేంద్రియ ఎరువుల తయారీకి ఉపయోగం చాలన్నారు. అనంతరం ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాలకు వెళ్లి చెత్త నుండి సంపద ఏ విధంగా అమలు జరుగుతున్నది పంచాయతీ కార్యదర్శి పి వీరభద్రరావుతో కలిసి పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర - రావులపాలెం : నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తేవా లని సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతా మని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో వద్ద ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సమస్య పరిష్క రించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవ కాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్ద పీట వేస్తున్నా మని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిర్భయంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని తక్షణమే చర్యలకు ఆదే శాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, సమ స్యలు పరిష్కారం వెంటనే జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు, గోపాలం, కాస సాగర్, సాధనల శ్రీను , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తహశీ ల్దార్ కేజే ప్రకాష్ బాబు ఒక ప్రకట నలో తెలిపారు. ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. రేషన్ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడానికి, ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) దుర్వినియోగాన్ని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈ-కేవైసీ ప్రక్రియను ఏర్పాటు చేసినట్టు తెలియ జేశారు. అయితే రేషన్ కార్డుల ఈ-కేవైసీ ప్రక్రియ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు. ఈ వ్యవధిలోపు రేషన్ కార్డు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడంలో విఫలమైతే పీడీఎస్ కింద ఆహార ధాన్యాల సబ్సిడీలు నిలిపివేయబడ తాయన్నారు. ఈ ప్రక్రియను స్థానిక ఎండియూ ఆపరేటర్లు, రేషన్ డీలర్ల వద్ద పూర్తి చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఈ కేవైసీ పూర్తికాని పేర్లను నమోదు చేసుకు న్నారన్నారు. అలాగే చిన్నారులకు, వృద్ధు లకు ఈ కేవైసీ వేలిముద్రలు నమోదు కాని ఎడల ఐరిష్, ఫేస్ థంబ్ వంటి ప్రత్యేక పరికరాలు ఏర్పాటు చేశార న్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉపాధి పని కల్పనలో గండేపల్లికి మొదటి స్థానం

విశాలాంధ్ర - గండేపల్లి : మహాత్మగాంధీ జతీయగ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి పని కల్పనలో కాకినాడ జిల్లాలోని గండేపల్లి మొదటి స్థానంలో ఉందని ఎంపీడీవో నాతి బుజ్జి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024-2025 ఆర్థిక సవత్సరమునకు సంబందించి అతి ముఖ్యమైన 12 రకాల పెరామీటర్స్‌లో జిల్లాలో 2వ స్థానంలో నిలి చిందని పదకసంచాలకులు డ్వామా కాకినాడ జిల్లా కాకినాడ వారు నివేదిక అందజేశారు. ఈ సందర్భం గా ఎంపీడీవో నాతి బుజ్జి మాట్లాడుతూ మండలంలో వేతనదారుల ప్రతి కుటుంబానికి సరాసరి పనికల్పన లో 62.16% పనిదినాలు పూర్తి చేసి జిల్లాలో మొదటి స్థానంలో ఉంది. మండలంలో వేతనదారులకు 4,93,000 పనిదినాల కల్పించా మని, మండలంలో 986 కుటుం బాలకు 100 రోజుల పని పూర్తి చేసాం. మండలంలో వికలాంగు వేతనదారులకు 12,879 పనిదినాలు కల్పించామ న్నారు. మండలంలో కుటుం బాల వేతనదారులకు 1,40,691 పనిదినాలు కల్పిం చాము. మండలం లో వేతనాల రూపంలో మొత్తము 11.64 కోట్లు. ఖర్చు చేయుట జరిగిందని ఆమె అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మండల ప్రగతిని 2వ. స్థానంలో నిలిపి నందుకు ఉపాధి హామీ సిబ్బందిని అభినందిస్తూ మరింత చొరవ అంకిత భావంతో పనులు చేపట్టి గండేపల్లి మండలాన్ని మొదటి స్థానంలో ఉంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఏపీవో ఎం కృష్ణంరాజు, ఈసీ రమేష్ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీలో ముసలం

చైర్‌పర్సన్ మార్పునకు వైసీపీ కౌన్సిలర్ల ప్రయత్నం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మున్సిపల్ చైర్పర్సన్‌కు కౌన్సిలర్లకు మధ్య ముసలం పుట్టింది. దీనితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ అయినా గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తిని చైర్పర్సన్ తప్పించేందుకు 22 మంది కౌన్సి లర్లు సంతకాలతో బుధవారం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌ని కలిసి చైర్పర్సన్ మార్పేం దుకు ఎన్నిక నిర్వహించాలని వారు కోరారు. అనంతరం సామర్లకోట మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్యకు 22 మంది కౌన్సిలర్లు కలిసిన సంతక పత్రాలు అందజేసి త్వరగా సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. చైర్ పర్సన్‌కు కౌన్సిలర్లకు మధ్య ఏర్పడిన ముసలంతో సామర్లకోట రాజకీయంగా వేడెక్కుతుంది. సామర్లకోట చైర్పర్సన్ ఎన్ని క ఏ విధంగా మలుపు తిరుగుతుందనేది వేచి చూడాలి.

4 నుంచి పెళ్లిళ్ల వెంకన్న కళ్యాణ మహోత్సవాలు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పెళ్లిళ్ల వెంకన్నగా ప్రాచుర్యం పొందిన మహిపాల వీధి భూసమేత వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 4 నుండి 13 వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి యర్రా వెంకటేశ్వ రావు ఉత్సవ కమిటీ చైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మూడో తారీకు ఉదయం 9:49 నిమిషాలకు విఘ్నేశ్వరుని మీద కట్టుట పందిరిరాట ముహూర్తం అని, 4న స్వామి అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెళ్ళి కుమార్తెలను చేయనున్నట్టు తెలిపారు. 7వ తారీఖు ఉద యం 8.58 ని.లకు స్వామి వారి కళ్యాణం, 8 మధ్యా హ్నం 3.15 నిమిషాలకు రథోత్సవం జరిపించుటకు దైవజ్ఞులు నిర్ణయించారని తెలిపారు. 10 సాయంత్రం 6.32 నిమిషాలకు ఆలయ కోనేరులో స్వామి అమ్మవార్లకు శేష వాహనంపై తెప్పోత్సవం జరుగుతుందన్నారు. 12న పూర్ణాహుతి, చక్రస్నానం, 13న స్వామి అమ్మవార్లకు ఉయ్యాల సేవోత్సవంతో వేడుకలు ముగుస్తాయన్నారు. ఈ వేడుకల్లో భక్తులు యావన్మంది పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాలను దిగ్విజయం చేయాలని ఆలయ ఈవో వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ అబ్బాయి వెంకన్న కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమలు ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర - రాజానగరం : పరిశ్రమలు ఏర్పాటుతో యువతకి ఉపాధి అవకాశాలు మెండుగా లభి స్తాయని నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ అన్నారు. మండలంలోని కలవచర్ల గ్రామంలో నూత నంగా నిర్మిస్తున్న పారిశ్రామిక అభివృద్ధి పనులను ఏపి. ఐఐసి అధికారులతో కలిసి బుధవారం పరిశీలిం చారు. దీనిలో భాగంగా నిర్మాణ పనులను మరింత వేగ వంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్,టిజి.భరత్ చొరవతో కలవచర్లలో పారిశ్రామిక పనులు వేగంగా నడుస్తున్నా యని, రానున్న మే నెలాఖరుకు నాటికి పారిశ్రామిక ప్రాంతంలో మౌలిక వసతులు కల్పనకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏపీ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షే మాన్ని సమానంగా పరుగులు పెట్టిస్తున్నారని కొనియా డారు. ప్రతీ ఇంటి నుండి ఒక వ్యాపారవేత్త ఉండాలన్న దోరణిలో ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారని చెప్పారు. రాజానగరం నియోజకవర్గంలో ఇండస్ట్రీస్ పార్క్ అభివృద్ధి చెందాలనీ, త్వరలోనే ఇండస్ట్రీస్ అన్నీ కూడా ఇక్కడికి రావాలి అలాగే స్థానికంగా పెట్టుబడి దారులు ఎవరైతే ఉన్నారో వారు కూడా ఇక్కడ ఇండస్ట్రీస్ నెలకొ ల్పాలనీ పిలుపునిచ్చారు.ఈ విషయమై అసెంబ్లీలో ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి కొరకు ప్రస్తావించడం జరిగిందనీ గుర్తు చేశారు. ఏపీఐఐసి అధికారులు ఎప్పటికప్పుడు ఈ ప్రాంతం అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామనీ చెప్పారు.రాజానగరం ప్రధాన రహదారి నుండి గండేపల్లి హైవేకి అనుసంధానం అయ్యే విధంగా ప్రత్యేక రహదారి నిర్మించాలనే ఆర్%౦% బి, పంచాయతి రాజ్, ఏపీఐఐసి శాఖలకు చెందిన అధికారులు సూచన మేరకు త్వరలో పూర్తి చేస్తామ న్నారు.జూన్ రెండో వారం నాటికి సైట్స్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 104 ఎకరాల ఈ పార్క్ లో 369 సైట్స్ ఉన్నాయని,300 గజాల నుండి ఒక ఎకరం వరకు సైట్స్ ఇవ్వడానికి ఏపీఐఐసి ద్వారా సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.దీని ద్వారా 5 లక్షల నుండి 25 కోట్లు పెట్టుబడి పెట్టె విధంగా మౌలిక సదుపాయాలు నెలకొల్పుతమని. పెట్టుబడి దారులకు కావలసిన అనుమతులు అన్నీ కూడా సింగిల్ విండో ద్వారా పొందేలా ఏర్పాట్లు చేస్తున్నామనీ హామీ ఇచ్చారు.

ఉత్తరకంచిలో ఎక్సైజ్ దాడులు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జిల్లా ఎక్సైజ్ ఈఎస్ కృష్ణకుమారి ఆదేశాల ప్రకా రం ప్రత్తిపాడు ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలోని మండలం లోని ఉత్తరకంచి గ్రామంలో నాటు సారా స్థావరాల పై ఎక్సైజ్ సిబ్బంది విస్తృతంగా దాడులు చేసి 1400 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఈ నాటు సారా కాస్తున్న విత్తనాల శివ అనే వ్యక్తిపై పరారీ కేసు నమోదు చేసినట్టు ప్రత్తిపాడు ఎక్సైజ్ సీఐ శివప్రసాద్ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై వంశీరామ్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాల దరఖాస్తు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని బిసిఇడబ్ల్యుఎస్ మరియు కాపు కార్పొరేషన్ ఋణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఏప్రిల్ 4వతేదీ ఉదయం గం.11.00ల నుండి అంకంపాలెం, ఆత్రేయపురం, బొబ్బర్లంక, కట్టుంగ, లొల్ల, మెర్లపాలెం, నార్కెడిమిల్లి గ్రామాలలో గల లబ్ధిదారులకు బ్యాంక్ మేనేజర్ల సమక్షములో మండల ప్రజా పరిషత్ కార్యాలయము, ఆత్రేయపురంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. పేరవరం, రాజవరం, తాడిపూడి, వాడపల్లి, వసంతవాడ గ్రామాలలోని లబ్ధిదారులకు మధ్యాహ్నం గం.2.00ల నుండి సాయంత్రం గం.5.00ల వరకు బ్రాంచి మేనేజర్ల సమక్షములో లబ్ధిదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము, ఆత్రేయపురం నందు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని ఎంపిడిఓ బికెఎస్ఎస్ వెంకట రామన్ తెలియజేసారు. అదే విధంగా దివి.07.04.2025వ తేదీ ఉదయం గం.11.00ల నుండి ర్యాలి, పులిదిండి, వద్దిపర్రు, ఉచ్చిలి, వెలిచేరు గ్రామాలలోని లబ్ధిదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము, ఆత్రేయపురంలో బ్యాంక్ మేనేజర్ల సమక్షములో ఇంటర్వ్యూలు నిర్వహించ బడును. ఇంటర్వ్యూకు హాజరు అయ్యే అభ్యర్థులు ధ్రువపత్రాలతో హాజరు కావలసినదిగా ఎంపిడిఓ బికెఎస్ఎస్ వెంకట రామన్ తెలిపారు.

ఆన్‌లైన్ ఉచిత పాలిసెట్ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెంలో గల ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కోర్సులో వివిధ బ్రాంచ్ లలో ప్రవేశం కోసం రాష్ట్ర సాంకేతిక విద్యామండలి వారు నిర్వహించే పోలీసెట్-2025 ప్రవేశ పరీక్షకు ఉచిత ఆన్ లైన్ శిక్షణా తరగతులు ఏప్రిల్ 3నుండి ప్రారంభించబడతాయని ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్, ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌టివిఎస్. కుమార్ మాట్లాడుతూ ఆసక్తి కల విద్యార్థులు తమ వెబ్ సైట్ www.polytechnic.aec.edu.inలో రిజిస్ట్రేషన్ అవ్వవచ్చు అని గత సంవత్సరం ఇదే విధంగా విద్యార్థులు తమతమ ఇంటివద్ద నుండే శిక్షణ తీసుకొని అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలియజేసారు. శిక్షణలో భాగంగా మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, సబ్జెక్టులపై తర్ఫీదు ఇవ్వడం , రోజువారీ, వారాంతపు పరీక్షలు నిర్వహించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ సదవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 8489053404, 9505518249, 7661042854 నందు సంప్రదించవచ్చు అని తెలియజేశారు.

ఉమ్మడి గోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జ్‌గా

కాకినాడ జిల్లా జేసీ రాహుల్ మీనా

విశాలాంధ్ర - కాకినాడ : ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జ్‌గా కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఐఏఎస్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వరప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, జిల్లా కేంద్ర గ్రంథాలయ, ఉప గ్రంథాలయ అధికారి పాల్గొన్నారు.

గర్భిణులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పిఠాపురం : గర్భిణులు తగిన జాగ్రత్తలు తీసు కోవాలని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి సుజాత అన్నారు. ఆసుపత్రిలో గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. గర్భిణులు సమయానికి ఆహారం తీసుకోవాలని, ఎండ వేడిమి ఎక్కు వగా ఉన్నందున తగినంత మంచినీరు, లేదా ఇతర సూచించబడిన పానీ యాలు తీసుకోవాలని అన్నారు. సాధారణ డెలివరీలు ఎక్కువగా అయ్యే విధంగా ప్రభుత్వాసుపత్రి తమ వంతు ప్రయత్నాలు చేస్తుందని, ఇప్పటి వరకు పిఠాపురం ప్రభుత్వాసు పత్రిలో సాధారణ డెలివరీల శాతం ఎక్కువగా నమోదు చేయడం జరిగిందన్నారు. గర్భిణులు ఎల్లప్పుడూ చురుకుదనంతో ఉండాలని, తమ పనులు తామే చేసుకోవాలని తద్వారా కాన్పు సులభం అవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు నెలకి 150 నుండి 180 వరకు డెలివరీలు అవుతున్నా యని, వీటిలో దాదాపు అన్ని సాధారణ డెలివరీలు జరుగుతున్నాయన్నారు. పిఠాపురం నియోజక వర్గం నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా ఈ కార్యక్రమంలో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారిస్తాం

- సుందరీకరణకు ప్రాధాన్యం
- ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర - రావులపాలెం : కోనసీమ ముఖ ద్వారం రావులపాలెం సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. హైవే అధికారులు, ఆర్ అండ్ బీ, పోలీసు అధికారులతో కలిసి రావులపాలెం సెంటర్ పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం స్థానిక అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ నియంత్రణపై అవ గాహన సదస్సు సమావేశంలో సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియం త్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కోనసీమ ముఖద్వారం వద్ద మరియు ప్రతి శనివారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి భక్తులకు ఎటు వంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే రావులపాలెం సెంటర్‌ను కూడా సుందరీక రణకు ప్రాధాన్యం ఇస్తామని ఆహ్లాదకరంగా ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. ఇందుకు అంచనాలను సిద్ధం చేయాలని సంబం ధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కెవి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్‌రాజు, వెంకటస్వామి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంగిడిలో "తిరుమల విద్యాసంస్థల"

నూతన శాఖ ప్రారంభం

విశాలాంధ్ర - చాగల్లు : తిరుమల విద్యాసంస్థలు రాజమహేంద్రవరం వారి నూతన శాఖను బుధవారం పంగిడి - కాపవరం జంక్షన్ దగ్గరలో, హైవే ప్రక్కన ఉన్న క్యాంపస్లో తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిగా రాజమహేంద్రవరంలోని కాతేరు వద్ద తిరుమల విద్యాసంస్థలను స్థాపించామని ఆ తర్వాత విశాఖపట్నం, భీమవరం,పాయకరావుపేట, తణుకు లో నెలకొల్పి ఇప్పుడు పంగిడిలో మా నూతన శాఖను ప్రారం భించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో విలువలతో కూడిన విద్యను అందరికి అందించా లనే సదుద్దేశంతో తిరుమల విద్యాసంస్థను స్థాపించామని, కొవ్వూరు, చాగల్లు, దేవరపల్లిలోని పూర్వ విద్యార్థులు, తల్లిదం డ్రులు, మా శ్రేయోభిలాషుల కోరిక మేరకు పంగిడి - కాప వరం జంక్షన్ దగ్గర మా క్యాంపస్ను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ క్యాంపస్ నందు ఎల్.కే.జి. నుండి పదవ తరగతి, జూనియర్ ఇంటర్ డే స్కాలర్ ప్రారంభించామని,కొవ్వూరు, చాగల్లు, దేవరపల్లి, నిడదవోలు, గోపాలపురం, కొయ్యల గూడెం చుట్టుప్రక్కల అన్ని ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం కలదని, అడ్మిషన్లు జరుగుచున్నవని ఈ అవకాశాన్ని తల్లిదం డ్రులు వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. అడ్మి షన్ల కోసం లేదా ఇతర వివరముల కొరకు 8096397777, 8096497777 నెంబర్లనందు మా సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్.ఎల్.ఏ ముప్పిడి వెంకటేశ్వర రావు,మాజీ మంత్రి జవహర్, డాక్టర్ సాంబశివరావు, తిరుమల డైరెక్టర్ నున్న సరోజినీదేవి, అకడ మిక్ డైరెక్టర్ జి. సతీష్ బాబు, ప్రిన్సిపల్ యు. శ్రీహరి, చాగ ల్లు, పంగిడి, కొవ్వూరు నుండి పెద్దలు, నాయకులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, తిరుమల సిబ్బంది పాల్గొన్నారు.

10వ తేదీ వరకు

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రత్యేక ఆఫర్లు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురంలోని సుబ్బాలమ్మ టెంపుల్ దగ్గర మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ కొత్త షోరూంను ప్రారంభించింది. అద్భు తంగా తీర్చిదిద్దిన ఈ కొత్త షోరూంలో విభిన్న డిజైన్లతో తయారు చేసిన అద్భుతమైన ఆభరణాల సేకరణలను అందిస్తూ, వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభూతిని అందిస్తుంది. ఈ శుభ సందర్భంగా ఏప్రిల్ 10వ తేదీ వరకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తుంది. వినియోగదారులు చేసిన ప్రతి కొనుగోలుపై, బంగారం బరువుకు సరిసమానమైన వెండి నాణెం ఉచితంగా అందుకుంటారు. అసాధారణమైన హస్తకళలను, అసమాన సేవలను అందిస్తూ, భారతదేశంలో తమ ఉనికిని మరింత విస్తరించాలనే మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రారంభించబడిన ఈ కొత్త షోరూమ్, తమ ప్రస్థానంలో మరొక ముందడుగును సూచిస్తుందని సంస్థ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ తెలిపారు. ముఖ్య అతిథులుగా వాసంశెట్టి సుభాష్ (కార్మిక, కర్మాగార, బాయిలర్స్ & వైద్య బీమా సేవల శాఖ మంత్రి) ఎంపి గంటి హరీష్ మాథుర్ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు విచ్చేసి ఈ షోరూమును ప్రారంభించారు. మరియు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడి స్వామి నాయుడు, గంధం పల్లంరాజు, భవన యజమాని కొల్లూరి చినబాబు, పాండిచ్చేరి మాజీమంత్రి మల్లాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్రమణి, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, ఏడిద శ్రీను, గంది స్వామి, కల్వకొలను తాతాజీ, నల్లా విష్ణు, వైసీపీ నాయకులు చెల్లుబోయిన శ్రీను, చిట్టూరి పెదబాబు, మట్టపర్తి నాగేంద్ర, దొమ్మేటి రాము, గోవాల రాజేష్, మున్సిపల్ కమిషనర్ కేవీఎస్ రాజు, మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, ఆశెట్టి ఆదిబాబు, తిక్కిరెడ్డి నేతాజీ, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి, మాజీ జెడ్‌పిటిసి అధికారి జయ వెంకటలక్ష్మి , మల్లుల పొలయ్య, వరద సూరిబాబు, కౌన్సిలర్ల గండి హరిక స్వామి, దొంగ సుధారాణి చిన్న, ఒంటెడు వెంకన్న నాయుడు మరియు వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ మేనేజ్మెంట్ టీం సిరాజ్ పీకే, రిటైల్ హెడ్ - రెస్ట్ ఆఫ్ ఇండియా, షెబిన్ కోస్టల్ ఆంధ్ర ప్రదేశ్ జోనల్ హెడ్, అబిన్ అమలాపురం బ్రాంచ్ హెడ్, వినియోగదారులు మరియు శ్రేయోభిలాషులు ఈ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమ్మ దర్శనానికి వచ్చి ఆనంతలోకానికి

ఏలేరు నదిలో మునిగి బాలుడు, యువకుడు మృతి



విశాలాంధ్ర - పెద్దాపురం : పెద్దాపురం మండలం కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చిన ఓ కుటుంబానికి చెందిన బాలుడు, యువకుడు స్థానిక ఏలేరు నదిలో మునిగి మృతి చెందిన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. యానంకు చెందిన కొప్పాడ సత్తిబాబు, తిరమాడి రాజుల కుటుంబాలు ఈ నెల 1వ తేదీన మంగళవారం అమ్మవారి దర్శనానికి వచ్చారు. అమ్మవారి దర్శనం అయ్యాక సమీపంలోని ఓ తోటలో వంటలు వండుకుని కుటంబ సమేతంగా అందరూ కలిసి ఆనందంగా గడిపారు. ఆలోగానే కొప్పాడ బాలు (20), తన మేనల్లుడు తిరుమాడి నాగ విశాల వర్మ (8)లు ఏలేరు నదిలోకి స్నానానికి వెళ్ళారు. సాయంత్రం అయినా రాకపోవడంతో వీరి కోసం ఎదురు చూసిన కుటుంబ సభ్యులకు వారి జాడ కనిపించలేదు. విషయాన్ని గ్రామ పెద్దలు, పెద్దాపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాత్రి పది కావడంతో ఉదయాన్నే ఎస్ఐ మౌనిక, అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లతో ఏలేరు నదిలో గాలింపు చర్యలు మొదలుపెట్టారు. ఈ లోగా బాలుడు వర్మ మృతదేహం ఉదయం కనుగొన్నారు. బాలు మృతదేహం కోసం మరో మూడు గంటల వరకు పోలీస్, అగ్నిమాపక సిబ్బంది ఏలేరు నదిలో గాలింపు చర్యలు చేపట్టగా సాయంత్రానికి బాలు మృతదేహం నీటిపై తేలడంతో రెండు మృతదేహాలను శవపంచనామా నిమిత్తం పెద్దాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పెద్దాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుకు తల్లితండ్రితో పాటు చెల్లి హారిక ఉంది. ఆ కుటుంబానికి అండగా రైల్వే డిపార్ట్మెంట్లో చిరు ఉద్యోగంతో జీవనం సాగిస్తుండగా మృత్యువు కాటేయడంతో ఆ కటుంబ సభ్యుల రోదన చూపరులను కంటతడి పెట్టించింది. బాలుడు వర్మ నాల్గవ తరగతి చదువుతూ మేనమామతో సరదాగా గడిపేవాడు ఎనిమిదేళ్ల ప్రాయంలోనే మృత్యువు బాలుదుని కాటేయడంతో రెండు కుటుంబాలు సోక సంద్రంలో మునిగాయి.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

మంత్రి దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : సమస్యలతో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు నేను ప్రజల మనిషిని వారి సమస్యలు పరిష్కారమే నా ధ్యేయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నియోజకవర్గంలోని స్థానిక మంత్రి కార్యాలయంలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి నేరుగా మంత్రి కందుల దుర్గేష్ అర్జీలను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం చాలనే ఉద్దేశంతో జనవాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, పార్టీ శ్రేణుల నుండి నేరుగా అర్జీలను స్వీకరిం చడంతో పాటు గంటల తరబడి ప్రజల సమస్యలను స్వయంగా విన్నారు. త్వరితగతిన సమస్యలకు పరిష్కారించడం పాటు మీకు అండగా ఉంటామని భరోసానందించారు. తామున్నదే ప్రజలకు సేవ చేయడానికని నేను ప్రజల మనిషినని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ స్పందన పట్ల వినతులు సమర్పించిన ప్రజలు సంతోషం వ్యక్త పరిచారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని రామవరం రంగవల్లి నగర్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం, అఖిల భారత కార్మిక ప్రవీణ్ పగడాల మృతిపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్త మవుతున్నాయని, అవి సోషల్ మీడియా వేదికగా రోజు రోజుకి పెరుగుతున్నాయని, అవి మతాల మధ్య విద్వేషాలు పెరిగే అవకాశం ఉందన్నారు. సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న నేటికీ దానిమీద ఎందుకు స్పష్టత ఇవ్వటం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై సిట్టింగ్ జడ్జితో నిష్పక్షపాతంగా న్యాయవిచారణ చేపట్టి, వాస్తవాలను బయటపెట్టి ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్‌సిఎస్ రాష్ట్ర నాయకులు కొండ దుర్గారావు, జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, పిడిఎస్‌యు (వి) రాష్ట్ర నాయకులు కదితి సతీష్, ఏపీఆర్పిఎస్ జిల్లా నాయకులు మడికి సత్యం, కర్నాకుల రామలింగేశ్వరరావు, ఎల్లే సతీబాబు, దాన్ శ్రీను, జాను, దుర్గ, లక్ష్మి, అర్జున్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో లక్ష్యాన్ని చేరుకున్నాం

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : జిల్లాలో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులను చేపట్టి పని దినాలను కల్పించడంతోపాటు, తద్వారా మౌలిక వసతులకు అవసరమైన నిధులను సమకూర్చుకోవడం జరుగుచున్నదని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. కలెక్టర్ బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై ఒక ప్రకటనలో విడుదల చేసి మాట్లాడుతూ ఉపాధి పనులు జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, డెల్టా జిల్లా అయినప్పటికీ రెట్టింపు పని దినాల కల్పనతో జిల్లా ముందంజలో ఉందన్నారు. జిల్లాలో 1,81,101 జాబ్ కార్డులు నమోదుకాబడ్డాయన్నారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో 39 లక్షల పని దినాలు లక్ష్యం కాగా 37.71 లక్షల పని దినాలు కల్పించి 96.69 శాతానికి పైగా లక్ష్యం సాధించి పని కోరిన 1,02,792 కుటుంబాలకు పని కల్పించామన్నారు. జిల్లాలో 2,611 దివ్యాంగులకు జాబ్ కార్డులు ఉండగా పని కోరిన 1,344 మందికి పని కల్పించబడిందన్నారు. కుటుంబానికి సగటున 36.68 రోజుల ఉపాధి కల్పించగా, 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలు 4,239 ఉన్నాయని, రాష్ట్ర సగటు వేతన రేటు రూ.255.55 ఉండగా, జిల్లాలో వేతన రేటు రూ.268.46 లుగా నమోదయిందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు చెల్లించిన వేతనాలు రూ.101.23 కోట్లు కాగా, మెటీరియల్ వ్యయం రూ.44.82 కోట్లు, జీతభత్యాలు నిర్వహణ మొదలగు పరిపాలన వ్యయంతో కలుపుకొని మొత్తం రూ.152.68 కోట్లు వ్యయం చేశామన్నారు.. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం నిధులతో మొత్తం 33 వేల పనులు చేపట్టగా, 25వేల పనులు పూర్తి చేసుకోన్నామన్నారు. పండ్ల తోటల భూముల్లో రింగ్ ట్రెంచ్ త్రవ్వకం పనులు చేపట్టి ఉపాధి కల్పనతో పాటు పండ్ల తోటలకు నీటి ఎద్దడి తగ్గించామన్నారు. పండ్ల తోటల పెంపకం ప్రాజెక్టు కింద 162 ఎకరాల్లో కొబ్బరి మామిడి జామ మొదలగు పంటలకు ప్రోత్సాహం ఇచ్చి ఎస్సీ ఎస్టీ. సన్న- చిన్న కారు రైతుల జీవనోపాధి మెరుగుపరిచామన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ క్రింద 58.3 ఎకరాల్లో కొబ్బరి మొక్కల పెంపకం విస్తృతంగా చేపట్టి చెరువుగట్లను బలోపేతం చేయడమే కాకుండా గ్రామపంచాయితీలకి ఆదాయ సమకూర్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 53.66 కిలోమీటర్ల పొడవున సిసి రోడ్లు, 1.36 కి.మీ బిటిఎం రోడ్లు, 2.80 కి.మీ బి.టి రోడ్లు నిర్మించి మొత్తం 348 పనులు పూర్తి చేసి సుమారు రూ.29.68 కోట్ల చెల్లింపులు చేసినట్టు తెలిపారు. అలాగే 772 పశువుల షెడ్ల నిర్మాణం చేపట్టి నేటి వరకు 497 పనులు పూర్తి చేసి రూ.4,29,32,050 ఖర్చు చేసినట్టు చెప్పారు. ఇంకా జిల్లా మొత్తం 8,519 వివిధ పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

అగ్నిపథ్ స్కీమ్ రిక్రూట్‌మెంట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : అగ్నిపథ్ స్కీమ్ కింద 2025-26 సంవత్సరానికి రిక్రూట్‌మెంట్ కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. అగ్ని వీర్ తీసుకోవడం కోసం ఆన్‌లైన్ సెలక్షన్ టెస్ట్ కోసం అవివాహిత పురుష అభ్యర్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తును ఆహ్వానిస్తున్నట్లు ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం విశాఖపట్నం తెలియజేసిందని అన్నారు. మార్చి 12 నుంచి ఏప్రియల్ 10 వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలియ చేశారు. దరఖాస్తుదారులు అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్ / స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మాన్ కేటగిరి కోసం 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు, అగ్నివీర్ ట్రేడ్స్‌మాన్ కేటగిరి కోసం 8వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుత నోటిఫికేషన్ ప్రకారం 12 మార్చి 2025 నుంచి ఏప్రియల్ 10 వరకు ప్రచురితమైన నోటిఫికేషన్ జాయిన్ ఇండియన్ ఆర్మీ సైట్‌లో ఉంచినట్టు తెలిపారు. అర్హత ఉన్న అభ్యర్థులు (www.joinin dianarmy.nic.in) దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రశాంతి తెలియ చేశారు.

వన్‌స్టాప్ సెంటర్ ద్వారా నిరాశ్రయ మహిళలకు ఆశ్రయం

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : వన్‌స్టాప్ సెంటర్ ద్వారా నిరాశ్రయులైన ఎంతో మంది మహిళలకు ఆశ్రయం కల్పిస్తూ ఉచిత న్యాయ సహాయం అందజేయనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ చెప్పారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్ఏసి) ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ప్రభుత్వ ప్రజా వైద్యశాల ప్రాంగణంలోని వన్ స్టాప్ సెంటర్‌ను జడ్జి రత్న ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ వన్‌స్టాప్ సెంటర్‌లో బాధిత మహిళలకు, బాలలకు కౌన్సిలింగ్ నిర్వహించి వారికి ఆసరా కల్పిస్తుందని, కుటుంబ వివాదాల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తుందని చెప్పారు. వివాహాల సమస్యల్లో అవసరమైన వారికి మధ్యవర్తిత్వం ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యను పరిష్కరించడం లేదా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసి కేసులు వాదించనున్నట్టు తెలియ జేశారు. గత సంవత్సరం ఏప్రిల్ నుండి నేటి వరకు 202 కేసులను నమోదు చేశామని, 427 మందికి వివిధ రూపాల్లో సహాయం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్‌స్టాప్ సెంటర్ అడ్మిన్ నిర్మల, న్యాయవాది కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను ముంచుతున్న ఉప్పునీరు

- రైతులను ఆదుకోవాలని అధికారులకు మొర

విశాలాంధ్ర - కరప : రొయ్యల చెరువుల నుండి ఉప్పు నీరు మోటార్ల ద్వారా తోడి పంట పొలాలలోకి వదులుతున్నారని కరప గ్రామ రైతులు గోవిందు, మత్తె భద్రరావు, గీసాల సత్యనారా యణ, మేడిశెట్టి గోవిందు, దేవు కుటుంబం, పేకేటి కృష్ణ, ముద్రగడ బాబ్జి ఆవేదన చెందుతున్నారు. సుమారు 50 ఎకరాల్లో వరిపంట వేయగా ఎస్సార్ఎంటి గెస్ట్ హౌస్ చెరువుల యజమాని రైతులు లేని సమయం చూసి మోటార్లతో చెరువుల్లో ఉన్న ఉప్పు నీటిని పంట పొలాల్లోకి తోడి నాశనం చేస్తున్నారని, దీనిపై అధికారులు సత్వరమే స్పందించి చెరువుల యజమానిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ప్రతి ఏటా ఈ చెరువుల నుండి వచ్చే వ్యర్థాల వలన పంటకు వచ్చే సమయానికి భూమి ఉబ్బదన్ని పంట ఎండిపోతుందని, దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. అధికారులు తగుచర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర - కాకినాడ : ఇటీవల కాలంలో పెరుగుతున్న అగ్నిమాపక సంఘటనలకు సంబంధించి గత సంవత్సరంలో జరిగిన బాణాసంచా అగ్ని ప్రమాదాల వివరాలు, భవిష్యత్తులో ఇటు వంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై భారత ప్రభుత్వం హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ న్యూఢిల్లీ నుంచి బుధవారం ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలోని అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న జిల్లాల కలెక్టర్లుతో ఎన్డీఎంఏ హెచ్వోడిలు ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ తన క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. కాగా, కలెక్టరేట్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర రావు, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్ రాజేష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలు పొందడం ఖైదీల హక్కు

సీనియర్ సివిల్ జడ్జి శ్రీలక్ష్మి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీ లక్ష్మి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారాన్ని, ప్రత్యేక మహిళ కారాగారాన్ని బుధవారం సందర్శించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నియమించిన పారా లీగల్ వాలంటీర్లతో మాట్లాడారు. ఖైదీలకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవల గురించి అందరికీ తెలియజేయాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు సంస్థ దృష్టికి తీసుకురావాలని అన్నారు. కారాగారంలోని వసతులను, సదుపాయాలను పరిశీలించిన అనంతరం ఖైదీలతో మాట్లాడారు. ఉచిత న్యాయ సేవలు పొందడం ఖైదీల హక్కు అని, ఖైదీల తరపున వాదించేందుకు న్యాయవాది లేని వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని, ఈ సేవలను అందరూ వినియోగించుకోవాలని అన్నారు. వారికి ఎలాంటి న్యాయ సమస్యలున్నా పారా లీగల్ వాలంటీర్ల ద్వారా కానీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా కానీ సంస్థకు తెలియజేయాలని అన్నారు. అనాలోచితంగా చేసే పనుల వల్ల అనేక ఇబ్బందులు కలుగుతాయని, ఏ పని అయిన చేసే ముందు మంచి చెడులు ఆలోచించుకోవాలని, చెడు సహవాసాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ఖైదీలందరూ పరివర్తన చెంది న్యాయబద్ధమైన జీవనశైలిని అలవరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.